E.K. C.V.V. M.N.

# కులపతి శ్రీమాన్ ఎక్కిరాల కృష్ణమాచార్య (మాస్టర్ ఇ.కె.)

గారిచే సంకల్పించబడిన

## మాస్టర్ సి.వి.వి. గురుపూజా మహోత్సవములు

2025 ఏప్రియల్ 20వ తేదీ (ఆదివారము)

## వి. కన్వెన్షన్ (మిల్క్ ప్రాజెక్టు) ఫంక్షన్ హాల్

చిట్టినగర్, విజయవాడ నందు

పూజ్యశ్రీ కొత్త రామకోటయ్య గారు

శ్రీశ్రీశ్రీ లక్ష్మణయతీంద్ర గురుదేవులు

పరమపూజ్యురాలైన అమ్మ (మాస్టర్ ఇ.కె. సతీమణి) గారి

దివ్యాశీస్సులతో

మాస్టర్ ఇ.కె. ఆధ్యాత్మిక సేవా సంస్థ

ఆధ్వర్యమున జరుగుచున్నవి.

ఈ యజ్ఞమునందెల్లరు పాల్గొని

పరమగురువుల దివ్యాశీస్సులను పొందుదురు గాక

క్రోధి నామ సం॥ర
మాఘ బహుళ విదియ

మాస్టర్ ఇ.కె. ఆధ్యాత్మిక సేవా సంస్థ
విజయవాడ శాఖ

# కార్యక్రమములు

మాస్టర్ సి.వి.వి. గురుపూజా మహోత్సవములలో కార్యక్రమములు ఉదయం గం॥ 4.30 ని॥లకు ప్రారంభించబడి మంగళవాయిద్యములు, వేదపఠనము, ప్రార్థన, ప్రవచనము, షోడశోపచార పూజ, అభిషేకము, హోమము, లలితా సహస్రనామ పూజ, భాగవత జనులచే అధ్యాత్మికోపన్యాసములు, శాస్త్రీయ సంగీతము మొదలైన సాంస్కృతిక కార్యక్రమములు రాత్రి 9.00 గంటల వరకు కొనసాగును. పవిత్రమైన ఈ యజ్ఞము నందు అక్షరాభ్యాసములు, అన్నప్రాశనములు, నామకరణములు శాస్త్రీయమైన ఆర్ష పద్ధతిలో నిర్వహించబడును.

1. గురుపూజా మహోత్సవములలో తమపిల్లలకు నామకరణములు, అన్నప్రాశనములు, అక్షరాభ్యాసములు చేయించుకొనదలచినవారు ఏప్రియల్ 13, 2025వ తేదీలోగా కార్య నిర్వాహకులకు తమ పిల్లల పేర్లు, వయస్సు చిరునామా వ్రాసి పంపిన చాలును. దీనిపై కార్యనిర్వాహకులు ఎట్టి ఉత్తర ప్రత్యుత్తరములు జరుపరు.

2. నామకరణములు, అన్నప్రాశనములు, అక్షరాభ్యాసములు తమపిల్లలకు చేయించదలచిన వారు తేది 20-04-2025 న పిల్లలకు తలంట్లు పోసి, నూతన వస్త్రములు ధరింపచేసి ఉదయం 9 గంటలకు గురుపూజా వేదిక వద్దకు చేర్చి కార్య నిర్వాహకులకు తెలియపరచవలెను.

**ఇతర కేంద్రముల నుండి వచ్చు సోదరులకు వసతి, భోజనాదులు గురుపూజా ప్రాంగణమునందు తేది 19-04-2025 రాత్రి నుండి సిద్ధము చేయబడును.**


శ్రీ మైత్రేయ కృష్ణ హోమియో క్లినిక్
డా॥ ఎస్.జి.ఎమ్. వర్మ
డోర్ నెం. 29-13-29, కాళేశ్వరరావు రోడ్,
(ఇండియన్ బ్యాంక్ ప్రక్కన),
సూర్యారావు పేట, విజయవాడ.
ఫోన్ : 0866-2441189
సెల్ : 9391010101

కె. సూర్యనారాయణ
వెంకట నివాస్, డోర్ నెం. 23-1-2,
ఆచారి వీధి, సత్యనారాయణపురం,
విజయవాడ - 520 011.
ఫోన్ : 0866-3576699
సెల్ : 9493486933
9494831031


గమనిక : సిటి బస్టాండు 6వ నెంబరు ప్లాట్ ఫారం నుంచి మిల్కు ఫ్యాక్

# కార్యక్రమముల వివరములు

| సమయము | కార్యక్రమము | ఉపన్యసించు / నిర్వహించువారు |
|---|---|---|
| ఉ॥ 4.30 గం॥ | నాదస్వరం | |
| ఉ॥ 5.00 గం॥ | వేద పఠనం | బ్రహ్మశ్రీ క్రొవ్విడి లక్ష్మీనారాయణ దంపతులు |
| ఉ॥ 5.30 గం॥ | గురుస్తుతి | శ్రీమతి నందుల లక్ష్మి బృందం |
| ఉ॥ 6.00 గం॥ | ప్రేయర్ & ప్రవచనం | శ్రీమాన్ ఎక్కిరాల అనంతకృష్ణ |
| ఉ॥ 7.30 గం॥ | అల్పాహార విరామం | |
| ఉ॥ 8.30 గం॥ | హోమ సహిత షోడశోపచార పూజ | శ్రీమాన్ ఇ.ఎస్.ఎల్. నారాయణ బృందం |
| ఉ॥ 10.00 గం॥ | నామకరణములు అన్నప్రాశనములు అక్షరాభ్యాసములు | శ్రీమాన్ అనంతకృష్ణ దంపతులు |
| ఉ॥ 10.30 గం॥ | ప్రవచనము | బ్రహ్మశ్రీ కె. అచ్యుత రామారావు |
| మ॥ 12.00 గం॥ | మెరిడియన్ ప్రేయర్ | |
| మ॥ 12.10 గం॥ | మహా సంకీర్తన | శ్రీమాన్ ముత్తేవి బదరీ సీతారాం బృందం |
| మ॥ 1.00 గం॥ | భోజన విరామం | |
| మ॥ 3.00 గం॥ | లలితా సహస్రనామ సహిత కుంకుమ పూజ | శ్రీమతి ఇ. రమాసింగరి బృందం |
| సా॥ 4.00 గం॥ | ప్రవచనము | బ్రహ్మశ్రీ ఎ. సీతారాం |
| సా॥ 4.45 గం॥ | ప్రవచనము | బ్రహ్మశ్రీ మల్లాది కైలాసనాథ్ |
| సా॥ 5.15 గం॥ | ప్రవచనము | బ్రహ్మశ్రీ యం. శ్రీమన్నారాయణ |
| సా॥ 6.00 గం॥ | ప్రేయర్ | శ్రీమాన్ ఎక్కిరాల అనంతకృష్ణ |
| సా॥ 6.30 గం॥ | ప్రవచనం | శ్రీమాన్ ముత్తేవి గౌరకృష్ణ (ముముక్షుజన మహా పీఠాధిపతులు) |
| రా॥ 7.30 గం॥ | సాంస్కృతిక కార్యక్రమములు | |
| రా॥ 8.15 గం॥ | పాదుకా పూజ నీరాజనము ప్రసాద వితరణ | |

కి వచ్చు బస్సులు ఎక్కి రావచ్చును. (7J, 11J, 31, 31J, 31K, 31S, 218)

# గురుపూజలు

మానవునికి పరిణామమున తక్కువ కాలముననే ఉత్తమస్థితిని పొందుటకు యోగసాధన, యోగజీవనము ఎంతైనా ఆవశ్యకము. ఈ సాధనకు పలుమార్గములు తెలుపబడినవి. అన్ని విధములైన యోగ మార్గములకు మార్గదర్శకమైనవి శ్రీ మద్భగవద్గీత, పతంజలి యోగశాస్త్రము, జీవితమును యజ్ఞార్థకర్మగా మలచుకొనుటయే ఈ సాధనల పరమావధి. ఇందుకు సామూహిక కృషి చాలా దోహదపడును. సహ జీవనము యోగసాధనకు చక్కని సాధనము. సహజీవనముకాక ఏకాకిగా సాధన చేయుటవలన కాలక్రమమున ప్రయత్నమున పట్టు సడలిపోవును. అందుకే సనాతనులైన వేదర్షులు సత్త్రయాగములను నిర్వహించెడివారు. అట్టి సత్త్రయాగములకు నమూనాగా మాస్టర్ ఇ.కె. గారు గురుపూజా మహోత్సవములనే ప్రక్రియను అందజేసియున్నారు. ఈ మహోత్సవములలో యెందరో అధ్యాత్మిక సోదరులు తారతమ్యములు మరచి సకుటుంబముగా పాల్గొని పరమగురువుల సాన్నిధ్యమున ఆనందానుభూతిని పంచుకొనుచున్నారు.

## గురుపూజా మహోత్సవములకు విచ్చేయు భక్తులకు సూచనలు

గురుపూజా మహోత్సవములకు వచ్చి గురుపూజా యజ్ఞమునందు పాల్గొనడమనేది అపూర్వమైన అవకాశము. ఇందు పాల్గొనువారందరు ఈ అంశమును స్మరణలో నుంచుకొని క్రమశిక్షణను పాటించవలెను. క్రింది సూచనలను పాటించవలసినదిగా కోరుచున్నాము.

- అందరూ కూడ ఉదయము నుండి రాత్రి వరకు జరిగే అన్ని కార్యక్రమములలో పాల్గొనవలెను. రూములలో వుండి కబుర్లు చెప్పుకొనడము, నిద్రపోతూ కాలక్షేపము చేయరాదు.
- స్త్రీలు, పురుషులు కూడా సంప్రదాయబద్ధమైన రీతిలో వస్త్రధారణ చేయాలి. నుదుట కుంకుమో, తిలకమో, విభూతియో ధరించాలి. ఆడపిల్లలు పరికిణీ వోణీలుకాని, చీరలు కాని ధరించాలి. పంజాబీ డ్రస్సులు, నైటీలు ధరించరాదు.
- గురుపూజా ప్రాంగణమునందు సెల్ ఫోన్లు తప్పనిసరిగా స్విచ్ ఆఫ్ చేయవలెను.
- కార్యక్రమములు జరుగుచుండగా ప్రాంగణమున నిశ్శబ్దముగా నుండాలి. గుంపులుగా కూడి మాట్లాడుకొనుట గట్టిగా అరుచుట మొదలైన పనులు చేయరాదు.
- ఉదయం, సాయంకాలం 6 గంటలకు ప్రార్థనలో విధిగా పాల్గొనాలి. కార్యకర్తలిచ్చు సూచనలు పాటించి వారితో సహకరించాలి. ప్రార్థన మొదలగుటకు 10 ని॥లు ముందుగానే హాలులోకి చేరి వరుసలలో కూర్చొనవలెను.
- గురుపూజా ప్రాంగణములోనికి ప్రవేశించే సమయంలోనే ప్రతి ఒక్కరు బ్యాడ్జీలు తీసుకొని విధిగా ధరించాలి. ప్రాంగణమున నున్నంతవరకు బ్యాడ్జీ తప్పనిసరిగా ధరించాలి. పూజలు అయిపోయి తిరిగి వెళ్ళే సమయమున బ్యాడ్జీని కార్యకర్తలకు అప్పగించాలి.